# వడ్డీ రేట్ల విధానం, రిస్క్ లెక్కింపు

ఎన్‌బిఎఫ్‌సిలకు చెందిన బోర్డు. ఆ పై డైరెక్టర్లు, తాము వసూలు చేసే వడ్డీ రేట్లు, రిస్క్ లెక్కించే విధానాన్ని ఫెయిర్ ప్రాక్టీసెస్ కోడ్ యొక్క మార్గదర్శకాల మేరకు తమ వెబ్ సైట్ల ఖాతాదారులకు తెలియపరచాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆశిస్తోంది.

ఖాతాదారులకు రుణం అందించడం, రిస్క్ లెక్కించడం, వడ్డీ రేట్లు లేదా లీజు అద్దెలను ఒక్కో కేసును బట్టి, ఈ అంశాల్లో ఒకటి లేదా అంత కంటే ఎక్కువ వాటిని పరిగణనలోకి తీసుకొని నిర్ధారించడం జరుగుతుంది: అవి, ఫైనాన్స్ ఏ ఆస్తి కోసం తీసుకుంటున్నది, దాని ఉపయోగం, ఖాతాదారు ప్రొఫైల్, తిరిగి చెల్లింపు సామర్థ్యం, గతంలో జరిపిన చెల్లింపుల చరిత్ర, ట్రాక్ రికార్డు, డబ్బు రాక పోకలు, ఇతర ఆర్థిక చెల్లింపులు, ఇస్తున్న సెక్యూరిటీ, రుణ పెంపు, అంతర్గతంగా ఉండే రుణ, డీఫాల్ట్ అప్పు, నిధుల వ్యయం, అందుబాటులో ఉండే ఆర్థికపరమైన వెసులు బాటు, వడ్డీ పై సబ్సిడీ, నిర్వహణ / పరిపాలనాపరమైన ఖర్చు, మార్జిన్, రిస్క్ ప్రీమియం, క్రెడిట్ / రుణానికి సంబంధించిన వ్యవధి, ఖాతాదారు నివసించే ప్రాంతం, పోటీ మార్కెట్లో కంపెనీ ఉన్న స్థితి, మొదలైనవి. ఖాతాదారు ఇచ్చే సమాచారం, చేపట్టే వివిధ తనిఖీలు, ధ్రువీకరణలు, ఇతర మార్గాలు లేదా క్రెడిట్‌బ్యూరో వంటి స్వతంత్ర మూడో పార్టీల నుంచి సేకరించే సమాచారమంతా క్రోడీకరించడం జరుగుతుంది. రుణ మంజూరు అన్నది కంపెనీ అంతర్గత క్రెడిట్ విధానం, తీరును బట్టి ఉంటుంది.

ఖాతాదారు నుంచి వసూలు చేసే వార్షిక వడ్డీరేటు / లీజు అద్దెకు సంబంధించిన వివరాలను ఖాతాదారుకు క్రెడిట్ ఒప్పందం / సంబంధిత పత్రాల ద్వారా తెలియ జేయడం జరుగుతుంది. కేసును బట్టి వడ్డీరేట్లు / లీజు అద్దెలను నిర్ణయించే విచక్షణాధికారం మేనేజ్‌మెంటుకు ఉంటుంది. ప్రతీ కేసుకు సంబంధించిన వాస్తవాలు, పరిస్థితుల ఆధారంగా వడ్డీరేట్లు / లీజు అద్దెలు మారుతూ ఉంటాయి. కాబట్టి ఒకే సమయంలో ఒకే వ్యవధితో కూడిన రకమైన ఉత్పత్తిని ఎంచుకున్న ఇద్దరు ఖాతాదారులకు సంబంధించిన వడ్డీరేటు / లీజు అద్దెలు వేర్వేరుగా ఉండే అవకాశముంటుంది.

అధిక వడ్డీ రేటు వసూలు చేయడం / కంపెనీ ఖాతాదారులకు లీజు అద్దెలు పెంచడాన్ని అడ్డుకునేందుకు కంపెనీ ఎంచుకున్న మార్కెట్ శ్రేణిలో ఉండే పోటీ ఒత్తిళ్లతో పాటు అటెండెంట్ ఎంచుకునే ఆర్థిక ఉత్పత్తులు, రుణం తీసుకోదలిచిన వారికి అందుబాటులో ఉన్న ఆర్థిక సేవలందించే వారు సహజమైన రక్షణగా నిలుస్తారు.

Registered Office
De Lage Landen Financial Services India Pvt. Ltd.
CIN: U65900MH2011FTC221903
20/F, Peninsula Business Park, Tower A
Senapati Bapat Marg, Lower Parel
Mumbai 400 013
India

Telephone +91 22 2482 3199
www.dllgroup.com

DLL (De Lage Landen) has offices in more than 30 countries throughout Europe, North America, South America, Australia and Asia. The company is part of the Rabobank Group.

*Version 6.0 (September 16, 2021)*

**తదుపరి అప్‌డేట్స్ :** దిగువ తెలిపిన తదుపరి సమీక్ష తేదీకి ముందే ఏవైనా మార్పులు చేయడం జరిగితే అట్టి నవీకరించిన పత్రాన్ని కంపెనీ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తాం.

| | |
|---|---|
| తేదీ: | సెప్టెంబర్ 16, 2021 |
| బోర్డు ఆమోదం: | సెప్టెంబర్ 16, 2021 |
| తదుపరి సమీక్ష తేదీ: | సెప్టెంబర్ 16, 2023 |
| డాక్యుమెంట్ యజమాని:<br>డాక్యుమెంట్ యజమాని: | సమ్మతి |